శ్రీః

శుభమస్తు.

శ్రీమద్వల్లూరి జగన్నాథ

రాయామాత్య ప్రణీతంబగు

భావసార సంగ్రహమ్మను

జ్యోతిష గ్రంథము.

ఆహవనీయుని పౌత్రుఁడగు

రాయ బహాదరు

వల్లూరి జగన్నాథరావుపంతులు

ఫెల్లో ఆఫ్ ది మద్రాసుయూనివర్సిటీగారిచే

లేఖకప్రమాదాదిదోషంబులు లేకుండఁ

బరిష్కరింపఁబడి

శ్రీరంగనాయకీవిలాసముద్రాయంత్రమందు

ముద్రింపఁబడి ప్రచురింపఁ బడియె.

నెల్లూరు.

1896 సం॥ ఆగస్టు.

విషయసూచిక.

ఒ క స వ ర ణ.

౧౭ వ పుట ౧౪ గవ పఙ్క్తిలో 'మంగళశుభ' అను పదమును 'మంగళసుఖ' యని చదువవలయును.

శ్రీరస్తు.

భావసారసంగ్రహము.

శా॥ శ్రీరాధాకుచకుంభ యుగ్మ విలస చ్ఛృం
గార కాశ్మీరప । త్రాజత్సురతానుషంగభవ ఘ
ర్మాంభోపహారేచ్ఛచే । నారాధన్ గయిదండఁబూని
కనదుద్యానావళిన్ వేడ్కఁ సం । చారం బర్మిలిఁ జే
యు నందసుతు నశ్రాంతంబు నేఁ గొల్చెదన్ ॥

క॥ శ్రీమత్సత్రాజిత్తనయా మహితోరోజకుంకుమాం
కిత వక్షా । తామరస సన్నిభాక్షా । శ్రీమద్గాలిపుర
దక్ష శ్రితజనరక్షా ॥ గీ ॥ ఖండనోద్దండ శార్ఙ్గకోదం
డ ముక్త । చండకాండ ప్రకాండవిఖండితారి । మం
డలాజస్ర పాలితాజాండభాండ । దండ మొగిఁ జేతు
జయజయోద్దండరాయ ॥ వ ॥ అని యిష్టదేవతాభివం
దనంబుఁ గావించి ॥ క ॥ జోహారు రవికి శశికిని । జో
హా రుర్వీజ సౌమ్య సురగురువులకున్ । జోహారు భా
ర్గవునకును । జోహారర్కజ తమ ధ్వజులకొగిఁ జేతున్ ॥
వ ॥ మఱియును శ్రీరామచంద్ర కథా సుధారసపాన
పరవశుండును ప్రథమకవితా విరచనా వివేకియు నగు

వాల్మీకికిం బ్రణామంబాచరించి శ్రీమహాభారత భాగవత కరణకళాకౌశలోల్లాసు వ్యాసునకు మ్రొక్కి కాళికా వరప్రసాద సంజనిత కవితా ధారారస విలాసు కాళిదాసు నభినందించి వాగనుశాసనుండగు నన్నయాహ్వాయు నకుం గైవారంబుఁ జేసి యుభయ కవిమిత్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజిం గొనియాడి మఱియు నితర పూర్వకవిజన సంభావనం బొనరించి వర్తమానకవులకుఁ బ్రియంబుసలిపి భావికవులం బహూకరించి మదీయ వంశావతారం బభివర్ణించెద ॥ *

కవివంశావతారక్రమము.

క ॥ సరసిజసంభవుమానస । సరసీజాతంబువలన సంభవుఁడయ్యెన్ । పరమమునిశ్రేష్ఠుఁడుగుణ । గరిష్ఠుఁడువశిష్ఠుఁడెలమి ఘనశుభలీలన్ ॥ గీ ॥ ఆవశిష్ఠమహర్షికి నతిముదమున । సంభవుండయ్యె శక్తినా సన్మునీంద్రుఁ । డాతనికి వేడ్కతోడుత నవతరించెఁ । బ్రకటంబుగను వర పరాశరుండు ॥ వ ॥ ఏతత్త్రార్షేయాన్వితంబైన పరాశరగోత్రోద్భవుండు నాపస్తంబ సూత్రుండును వల్లూరివంశ కలశోదన్వత్సుధాకరుండనంబరఁగు పరదేశరాజామాత్యుండు ॥ సీ ॥ ఆతనికి సర్వరాజనమూర్తిరాజన సూరపరాజన సుతు

లు ముగురు । గలరు సూరపరాజు గనెజగ్గరాజును మ
హిని నాతఁడు హనుమంతు పెద్ది । రాజనసూరప రా
జన నాత్మజ త్రితయంబుఁగనియె ధాత్రీతలమున । ర
హిమించసూరప రాజు ద్వితీయ గోపాలుఁడనంగను బ్ర
తిభమిగులఁ ॥ గీ ॥ బడసి గంగాంబ యనుధర్మపత్ని
వలన । హనుమయామాత్య జగ్గరాజనఁగగుర్వ । రా
జనంగను మఱి బాపిరాజనంగ । ఘనులనల్వురఁగాం
చె జగద్ధితముగ ॥ క ॥ ఒనర తదీయ సపత్నివ । లన
కొండయనామధేయు లలి రామస్వా । మిని హనుమ
యయనువారలఁ । గనియెఁ ద్రిమూర్తిప్రకాశ కలితుల
వేడ్కన్ ॥ శా ॥ శ్రీకృష్ణాంఘ్రి సరోరుహద్వయ మ
హాసేవా సమాసక్తని । త్యైకస్వాంతుఁ డనంత
శాంతుఁడనవద్యైశ్వర్య సంపన్నుఁడ । స్తోకాజస్ర ప
రోపకారి నృపపూజ్యుండిద్ధ మర్యాద శో । భా కాం
తుండగు బాపిరాజు కనకాంబన్ బెండ్లియయ్యెన్ భు
విన్ ॥ క ॥ ఘనతరమగు పాతివ్ర । త్యనియమమున్
సకల సద్గుణాభరణతయున్ । వనజాలయాంఘ్రి సే
వయు । ననువుగఁగనకాంబయందు నమరె ధరిత్రిన్ ॥
సీ ॥ ఆదంపతులకు నారాయణుండన జగన్నాథరాజ
న పద్మనాభనామ । ధేయుండు కృష్ణమూర్తియనంగ
రామమూర్తియు వాసుదేవమూర్తియు ననంగ । నా

ర్గురుతనయులమందు ద్వితీయుండ నగు నేను మద్దేశికా
జ్ఞవడసి । పరమభక్తిని రమాపతిదివ్యచరణాంబుజాత
యుగ్మంబు మత్స్వాంతమునను ॥ గీ ॥ నిల్పుకొని వే
డుకమజ్జననీజనకుల । కును నమస్కారమొనరించి కు
వలయమున । వెలయు జ్యోతిషశాస్త్రకోవిదులు పొగ
డ । నీకృతియొనర్పఁబూనితి నెలమితోడ ॥ *

షష్ఠ్యంతములు.

క ॥ శ్రీకరునకుభక్తజన వ । శీకరునకుమానిబృంద సే
వ్యునకరిహృ । ద్భీకరునకు కల్యాణా । ణాకరునకుస
మరనిర్జితాసుర తతికిన్ ॥ క ॥ పరమాశ్రిత సురమా
నిత । సరమాతత హృదయకీలసద్రుచిరమణీ । తరు
ణాభా పరిణాహా । త్యరుణాయిత హారునకుమహాసా
రునకున్ ॥ క ॥ముగ్ధవధూస్నిగ్ధమువా । భాగ్ధృతియు
గ్ధృతసరోజ పాటవునకుభా । దిగ్ధునకున్ ముగ్ధవన ।
సద్ధరునకు దేవలోక శత్రు హరునకున్ ॥ క ॥ పా
లటిండికూళప్రావే । ల్పులగొంగకు జల్లువాని బుట్టు
వసుడివాల్ । గలజోదునకును నారిజు । కరులతెరవరి
గమితోగలతోగల రేడునకున్ ॥ క ॥ జకరవరాయిక్క
ను పె । న్మకుకవచే నెపుడుజొక్కి మను నెకరటికిన్ ।
మికుకటమగు మొక్కుకు లిడెదు । నెకుకవ బత్తులకు
ము తినిడు నకరటికిన్ ॥

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన భావసారసంగ్రహంబను జ్యోతిష గ్రంథంబునకు బ్రారంభం బెట్టిదనిన సర్వంసహావిస్తృతంబులగు జ్యోతిషగ్రంథంబు లనేకంబులుగావున దత్తత్ఫలాఫల శోధనంబుదురవగాహంబగుటంజేసియేక గ్రంథార్థగ్రహణాసంతుష్టత్వంబున నన్యగ్రంథశోధనంబువిడిచి శుభాశుభ నిర్దేశాభావంబని నిరసింతురు తన్నిరసనంబువాపుటకై స్వమతిపరిణామపర్యంతంబైన కృతప్రయత్నంబు నిర్దోషంబని తలంచి నానేర్చువిధంబున ననేకగ్రంథార్థంబులభూతలవ్యాప్త జాతక భుక్తి శుభాశుభంబు లేకీభవింపంజేసి యందు నిరూఢ దృశ్యంబులగు సకల భావ ఫలాఫల సంగ్రహణంబున రచియింపంబూనినది గావున భావసార సంగ్రహం బను నామాంకితంబిడి యందు సంక్షిప్తంబుగా రవ్యాది గ్రహ స్వక్షేత్ర నిర్ణయంబును దత్తన్మహాదశాది పరిమాణంబులును చర స్థిర ద్విస్వభావోచ్చ నీచమూల కోణ రాశి నిర్ణయంబులును శుభగ్రహ క్రూరగ్రహ నిర్ణయంబులును దత్తదవలోకనాదికంబులును సకల భావస్థిత్యాధిపత్య గ్రహ శుభాశుభంబులును తను ధన భ్రాతృ వాహన పుత్ర శత్రు కళత్రాయు ర్భాగ్య రాజ్య లాభ వ్యయభావ ఫలాఫలంబులును మేష

వృష యుగ్మ కుళీర మృగేంద్రాంగనా తౌళి సరీ
సృప శరాసన నక్ర కుంభ మీన రాశిసంభవ యో
గంబులును వివరించెద ॥ గీ॥ ఎత్తు వన్నె మొదలుగాఁ
బరీక్ష సేయు । వలఁతి మణిహేమ మూల్యముల్ దెలి
యుమాడ్కి । నభిరుచియు నిఖంటుముఖ్యజ్ఞ తగల।యా
ర్యులీకృతియరయుట యస్మదిచ్ఛ ॥ *

గ్రహాధిపత్యములు.

సీ ॥ రవిసింహమునకుఁగర్కటకంబునకుశశి వృశ్చి
కాజములకుపృథ్వీసూనుఁ । డునుగన్యకకు యుగ్మమున
కు సౌమ్యుఁడు శరాసనమీనరాసులకునుగురుండు । వృ
షభతౌళులకును భృగుతనూజుఁడుకుంభ మకరరాసు
లకర్యమతనయుండు । నధిపతుల్ వారిమహాదశావర్షం
బులాఱునుఁబదియును నాఱునొకటి ॥ గీ ॥ పదియునె
నిమిది పదియాఱు పదియుఁదొమ్మి । దియును బదియే
డు నేడిర్వదియును వరుస । రవికి శశికిని గుజునకు రా
హువునకు । గురు రవిజ సౌమ్య కేతు శుక్రులకు భువి
ని ॥ సీ ॥ భువినెన్న నంతర్దశ విదశ సూక్ష్మదశప్రా
ణదశలకు సకలఖేట । ములు వారిలోవారె మొదలి
గ్రహంబులు నెరిదశాపరిమాణనిర్ణయంబు । తెఱుఁగ
మహాదశాధీశునివర్షంబు లంతర్దశాధి నాథాబ్దముల
ను । గుణియింపశతదశ కూటముల్ మాసంబు లేకష్ట

మునుమూట నెలమినెన్న ॥ గీ ॥ దినములగునవి నూంటి
ర్వదిని హరించి । లబ్ధమేతద్గశేశ వర్షములచేత । గణి
తమేర్పడఁజేయఁగఁగ్రమముతోడ। విదశలునుసూక్ష్మద
శలుప్రాణదశలగును ॥ క ॥ భానుఁడమృగఘటకర్క్యజ।
రాసులు చరరాసులగుస్థిరంబులు నళికుం । భీ సింహ
వృషభములితర । రాసులు భువి ద్విస్వభావ రాసులు
దెలియన్ ॥ క ॥ లలివృషభతులాకుంభం । బులునక్ర
కుళీరమీన ములునగుజలరా । సులుమిగిలిన వెల్లనుని ।
ర్జలరాసులనంగఁబడును జ్యోతిషరీతిన్ ॥ గీ ॥ మేషవృ
షభమకరమోహితుకుళీరముల్ । మీన తులలు నరయ
భానుచంద్ర । భౌమసౌమ్యజీవభార్గ వార్కజులకుం।
గాలయములు నీచలస్తములగు ॥ గీ ॥ పదియుమూఁడి
రువది నెనిమిదియుపదిన । యిదునయిదునిర్వదేడిరువ
దియువరుస । నుచ్చరాసులలోపరమోచ్చభాగ । లౌ
నునీచలలోనీచలౌను దెలియ ॥ చ ॥ అగణితమూలకో
ణ సదనావళియుం బరికింపఁగాలస । న్మృగపవృషం
బులున్ మఱియు మేషముకన్యయు చాపమున్ఘటం ।బు
గలశ సంజ్ఞరాశియును పొందగువైఖరినొప్పువెప్పుడు।
న్ఖగ శశి భౌమ సౌమ్య గురు కావ్యులకున్ శనికిన్ మ
హిస్థలిన్ ॥ క ॥ బృందారకపూజ్యుఁడుభృగు । నంద
నుఁడును బుధుఁడు శశియు నయమొప్పశుభుల్ । మం

దుఁడు రాహువు రవిభూ । నందనుఁడును ధ్వజుఁడు
పాపనామకులెప్పుడున్ ॥ గీ ॥ జనన లగ్నంబు తద్వ్వ
ద్విశైలదశమ । భవనములు కేంద్ర సంజ్ఞలై బరఁగు భు
విని । మఱియు పంచమనవమముల్ మహితకోణ ।ము
లకును సమాహ్వయంబులై వెలయు నెపుడు ॥ చ ॥
సకలఖగంబులుందమకు సప్తమమందిరముల్ నిరంత
ర । ప్రకటితపూర్ణదృష్టిని విభాకరసూనుఁడు తద్దశా
తృతీ । యకసదనంబు లాంగిరసుఁడైమను దొమ్మిది
భూమిపుత్రుఁడె । న్నికగొని నాలుగెన్మిదియు నెమ్మివి
శేషతఁజూతురెప్పుడున్ ॥ *

సాముదాయఫలములు.

గీ ॥ జాతకంబులకెల్లను సరళిమీర । నిద్ద ఱిద్దఱు
గూడుక నీడనుగల । జోడులై గ్రహములున్న నెచ్చో
టనైన । భాగ్యమత్యంతమని భువిఁబలుకవలయు ॥క ॥
నలుగవలు గాకపద్గ్రహ । ములుగూడుక మూడు యు
గ్మములుగానున్నన్ । లలిభాగ్యయోగమని పె । ద్దలు
బలుకుదురదియు మిగులతథ్యము జూడన్ ॥ గీ ॥ పంచ
రాసుల షష్ఠసప్తమనవగ్ర । హముల నవిరళముగను
గ్రహంబులున్న । మాలికాయోగములు భువిమహితల
గ్న । మాదిగానైనను రవ్యాదిగానైనశుభము ॥ క ॥పభా
వకారకులునా । యాభావములందునున్న నదిస్వల్పఫ

లం । బాభావమునకువ్యయగతు । లై భాగ్యఫల ప్రదా
త లగుమరు కంటే ॥ క ॥ సకలాధిపులకుఁదత్రాఁ ।
రకసంబంధంబుగల్గఁబ్రకటితగతిజా । తనునను ఁదస్త
ద్భావము ।లకుఁబ్రబలతఁజెప్పఁగావలయురహిమీరన్॥
క ॥ భావాధీశులకునుద । ద్భావములకుఁగారకులకుఁ
బాపోభయపా । ర్శ్వ వాసక మబ్బినఁద । ద్భావా
రిష్టంబటంచుఁ బలుకుదు రెపుడున్ ॥ క ॥ గురుభృగు
శశిబుధులగున । ల్గురుసౌమ్యగ్రహములకును క్రూరుల
గునభ । శ్చరులద్రుగాదికములుచే । కురకున్నను బ్రబ
లభాగ్యకుండగు మహిలోన్ ॥ క ॥ ఖగ రాహుకేతు
భూమిజ । ఖగజులును దృతీయషష్ఠ కస్థానాయా । ధి
గతులయిరేని సంపద । కగుయోగము జాతకులకు న
తివేడుకతోన్ ॥ క ॥ సకలగ్రహంబులునుదృతీ । యక
షష్ఠాధినేత లైరేనియుదో । షకులౌదురు పంచమభా ।
గ్యకర్తలైరేనిశుభదులౌదురు ధాత్రిన్ ॥ క ॥ లటికేం
ద్రాధీశత్వం । బులు కేంద్రస్థానయుక్తములు శుభ
టం । బులకగునశుభంబులుపా । పులకును యోగంబు
లెన్న భూస్థలిలోనన్ ॥ క ॥ బుధఖగులయుక్తులైనను ।
బుధదశ ప్రబలంబు చంద్రభూమిజులున్నన్ । విధు దశ
ప్రబలము గురుశను । లధివాసకులైన సౌరి యధికుఁడ
నఁదగున్॥ గీ ॥ భౌమ వాచస్పతులకుసంబంధమున్న ।

భౌముదశప్రబలమగు గీష్పతికిశశికి । నెనగలిగియుండె
నేని తారేశుఁడధికుఁ । డగునటంచును దెలియంగఁద
గును భువిని ॥ చ ॥ ఖగునకు మేషసింహములు కర్క
టకాఖ్యగృహాధినేతకున్ । మృగపతిమీనమేషములు మే
షముభౌమునకెన్న రాహిణే । యగురులకింతితౌళికవి
కారయ రాహునకున్వసుంధరన్ । మృగప కుళీరయు
గ్మ రమణీఘటముల్బలవత్తరంబులౌ ॥ గీ ॥ భాస్క

గ్రహస్థితబలములు.

రుండును సౌమ్యుండుపరఁగ కేంద్ర । కోణరాసులనొక్క
టఁగూడియున్న । జాతకుఁడు తెలియఁగజ్యోతిషప్రవీణ।
తను జెలంగు వసుంధరాస్థలములోన ॥ గీ ॥ నీరజా
రాతియాఱవనెలవునందు । నిలువధీమంతుఁడగుచును
వెలయుచుండు । మఱియుకర్కటరాశి సాసరసిజారి ।
నిలువయోగము లేదంద్రు నిర్ణయముగ ॥ గీ ॥ అసుర
పూజ్యునకును తృతీయవ్యయాష్ట । మాధిపత్యంబు గల్గి
న నచటనచట । నునికిగల్గిననైనను యోగ మగును ।
భాగ్యరాశినిబరఁగినఁబరగుశుభము ॥ గీ ॥ భృగుఁడుష
ష్ఠస్థుఁడైనను మిగులమేలు । జేయురాజ్యంబునందుసం
స్థితుఁడునైన । నరయజాతకునకుఁదన్మహాదశాస ।మ
యమునను యోగహీనుఁడౌ మహినిదెలియ ॥ గీ ॥ భా
ర్గవుఁడుచంద్రుఁడున్నట్టిభావమునకు । విక్రమస్థానయు

క్షున్నైడై వెలసెనేని । రాజయోగంబుఁజేయు మార్గాంబు
నకును । శశికిరంధ్రాధిపత్యదోషంబు లేదు ॥ క ॥ ఇన
తనయుండే భావము । నైనసినఁగననట్టి భావహీనతయ
గుత । చ్చనివిక్రమభాగ్యంబులు । గన విక్రమభాగ్యము
లకుఁగల్గుబలంబున్ ॥ క ॥ ఇనతనయుండుతృతీయం ।
బునసప్తమమునసుభాగ్యమునయుతుఁడైనన్ । ఘనత
రశుభమాగుభుజగా । ఖ్యునిదశనుస్వతంత్రయోగ మొ
నఁగూడుభువిన్ ॥ గీ ॥ భువిపితృపితామహాక్రమంబుగ
ను నెపుడు । భూపతిత్వంబు లేనట్టి పురుషులకును । రా
జ్యసంప్రాప్తమున్నను రాహువిదశ । నైననంతర్దశవి
దశనైనఁగల్గు ॥ గీ ॥ మూటనాల్గింటనైదింట ముపము
మీర । బదిట నేడింటతముఁడున్న ఫలముఁజెప్పు । గేతు
వున్నమూఁడింట నాతతముగ । ఫలముఁజెప్ప కోణముల
నున్నఁబఱచు సేఁగి ॥ చ ॥ ఇనునకనేక ఖేటములునీ
చుణములుచ్యుతముల్గలంగన । య్యినుదశ యుత్తమంబు
మఱి నేర్పడనన్యదశన్సమంబులౌ । ననఁదగు నిట్టిభంగి
భుజగాహ్వయఖేటునకున్న నంచునె । వ్వనిప్రబలత్వ
మెన్నఁదగు వానిఫలంబొసఁగున్ ధరాస్థలిన్ ॥ వ ॥
మఱియును సర్వగ్రహాష్టగతి ప్రవర్తనక్రమం బెట్టులని
న నస్తంగత విముక్తఖేటంబుల కుదయంబనం బరఁగు
నందు భాస్కరస్థితరాశి ద్వితీయగతులగువారికి శీఘ్ర
గతియును తృతీయస్థితులగువారికి సమగతియును జ

తుర్థయుక్తులగు వారికి మందగతియును బంచమస్థానషష్ఠస్థానయుక్తులగు వారికి వక్రగతియును సప్తమాష్టమ భావస్థులగు వారికి నతివక్రగతియును నవమ దశమ స్థితులగు వారికి కుటిలగతియును లాభవ్యయ స్థానంబులం జెలంగు వారికి నతిశీఘ్రగతియు నేతత్ప్రకారంబున సకలభావస్థగ్రహంబుల వేఱ్వేఱ నేర్పరించినట్టిచో శుభగ్రహంబులకు శీఘ్రగతియును గ్రూరగ్రహంబులకు వక్రగతియునుం బరిఢవిల్ల తజ్జాతకంబులకెల్లను దత్తద్గ్రహంబులు బలహీనంబులని దెలియంగవలయు ॥ *

తనుభావఫలములు.

క ॥ అందముగజననలగ్నము। నందున గురుఁడుండి భార్గవాలోకనముఁ । జెందిన దీర్ఘాయుః ప్రా। ప్తిం దజ్జాతకుఁడు జెలఁగుఁ దెలియఁగ మహిలోఁ ॥ క ॥ తనువందిరాధిపునితో । తనుకారకుఁడైన దేవతాగురునకు ద । ర్శనముఖసంబంధముగ । ల్గిననాయుః ప్రబలమని దెలియవలయు మహిఁ ॥ క ॥ జననంబగులగ్నమునం । దునశీతకరుండు భూసుతుండు నజస్రం । బును నివసితులైనను శో । భనలీలల సర్వకాల భాగ్యము గలుగుఁ ॥ ఉ ॥ పూనిక జన్మలగ్నమునఁ బూర్ణసుధాకరుఁ డెప్డు సంస్థితుం । డైనధనాధికారి సుగుణాకరుఁ డౌ నిలక్షీణచంద్రుఁడౌ । నేని యుమందబుద్ధి యుతు

నెంతయుఁ జేయునుగాక తద్దయుఁ । దీనత నన్యరక్షి
తుని నిచ్చలుఁ జేయును శాస్త్రపద్ధతిఁ ॥

ధనభావ ఫలములు.

క॥ ధనరాశినాథుఁడగయుఁగ। ధనకారకులైన దేవతాగు
రు బుధదృష్టిని సంయు క్తత నెట్లయి । నను గలసిన ద్రవ్య
సాధనంబనవలయుఁ ॥ క ॥ ధనలాభ నాథులకు భా
గ్యనికేతన పంచమాధికారులలో నొ । కరిని సంబం
ధము లేకు । న్నను నెచ్చట నతిశయఁపు ధనము గల్గ
దిలఁ ॥ ఉ ॥ పంచమ మందిరాధిపతి పంచమరాశిని
లాభనాయకుం । డంచిత విత్తరాశి నవమాధిపుఁడా
య నికేతనంబునన్ । సంచిత సత్త్వలోచు ననిశంబు
నివాసకులైన భాగ్యముఁ । గొంచెము గాని ద్రవ్య
ము నుగూర్తురు మిక్కిలియోగకారులై ॥ సీ ॥ లగ్న
నాయకుఁడు విలగ్నంబునందు ద్వితీయాధిపతియు ద్వి
తీయమునను । లాభాధినాథుఁడు లాభభావంబున ను
న్న ధనార్జనయోగమంద్రు । లగ్న లాభేశులు లగ్న
స్థులైయున్న ధనయోగమని మదిఁదలఁపవలయు । ధన
నాథునకు వ్యయస్థానేశునకును సంబంధ మున్నను
వ్యయభావనాథు ॥ గీ ॥ దశతటస్థంబయిన స్వల్ప ధన
ముగల్గు । విత్తభావాధిపతిదశ విగతకోశ । మగుచు ఋ
ణయోగమానటంచార్యులెల్లఁ । బలుకుదురు శాస్త్ర

శోధన మలర మఱియు ॥ గీ ॥ చంద్రుఁడెప్పుడు సప్త
మస్థాననేత । మైద్వితీయంబునందున్న నతని దశను ।
నష్టధనలాభమగుఁగాక నయముమీర । ధనగతుండైన
యోగంబుదనరు నిలను ॥ గీ ॥ దశమభావేశునకు హ
రిదశ్వభూమి । సుతులసంబంధిమెప్పుడు జోక మీరఁ ।
దనరియున్నను దజ్జాతకునకు రాజ । ధనముసంప్రాప్త
మావసుంధరను దెలియ ॥ గీ ॥ అలరివిత్తేశుతో సహ
జాధినాథుఁ । డుండెనేనియు నత్యుదారుండు నగును ।
ధన తృతీయాధిపతులకు నినజువీక్ష । ణాదికముఁగల్గ న
తిలాభ్యుఁడనఁగవలయు ॥ మ ॥ ధనలాభేశులతో వ్య
యాధిపతి సందర్శించి యున్నట్టి చో । ధన మత్యంత
ము గల్గనేరదు ధనస్థానాధినాథుండు గి । ష్ఫ నివా
సుండయి రిష్ఫనాథుఁడుకుటుంబస్థుండునైయున్న ని । ర్ధ
నయోగంబని యెన్నఁగావలయు శాస్త్రజ్ఞుల్ పరుల్
భూస్థలిన్ ॥ క ॥ ధనభావనాథుఁడంత్యం । బునఁద దధీ
శుండులగ్న మునసుండియు దృ । ష్టిని మారకసంబం
ధం । బునుగల్గిన నిర్ధనమగుభూస్థలిలోనన్ ॥ గీ ॥ పం
చమస్థానపతి షష్ఠభావమునను । భాగ్యనాయకుఁ డష్ట
మభవనమునను । స్థితులగుచు మారకగ్రహదృష్టిఁగల్గె ।
నేని నిర్ధనయోగమిా నెప్పుడుఁదెలియ ॥ చ ॥ తలఁప
కుటుంబరాశి హరిదశ్వధరాతనయుల్ జెలంగ వా ।

కుజుల కఠినత్వమెప్పుడును గూర్తురుమిక్కిలి తరజా
స్త్రవా । గ్విలసనముంగలుంగు పృథివీసుతుఁ డుండక
సౌమ్యయుక్తుఁడై । వెలసినజ్యోతిషంబునను విశ్రుతశ
క్తిగలుంగు భూస్థలిన్ ॥ క ॥ రవియును శశినందనుఁ
డును । ద్రవిణగతులునైనవేళ తరణిజుదృష్టిన్ । గవిసి
న జాతకునకుగణి ।తవిద్యయందుం జతురతదనరునుమి
గులన్ ॥ చ ॥ అరయద్వితీయరాశిని సుధాంశుఁ డధి
ష్ఠితుఁడైన చాలస । త్వరగుణముబ్బ వాకులను దద్ద
యు లోచనచాపలంబును । స్థిరమగురోహిణీసుతుఁడధి
ష్ఠితుఁడైనను యుక్తివంతుఁడౌ । గురుఁడు నివాసముండ
యినఁ గూర్చును వాక్పటిమంబు నెప్పుడున్ ॥గీ ॥భృగు
ఁడుసంస్థితుఁడై యున్నఁదగునుగవిగ । నార్కి యున్నను
ధనలోభ్యుఁడౌనురాహు । వున్న మాటల దీనత్వ ముం
డుకేతు । వున్న వాక్పటిమం బిలనుప్పతిల్లు ॥

భ్రాతృభావ ఫలములు.

గీ॥భ్రాతృరాశ్యధిపతితోడభ్రాతృకారక్రముండయినయట్టి
యంగారకునకు శీఘ్ర । కాదికంబుల సంబంధమైన
భ్రాతృ । యోగమునకిల నత్యంత యోగ్యమగును ॥
క ॥ జగతిని విక్రమమున శ । క్రగురుఁడు సంయుక్తుఁ
డైన భ్రాతృవినాశం । బగునది స్వక్షేత్రంబై । నఁ
గలుఁగు నొక భ్రాత యంచనందగు నెపుడున్ ॥

క॥ లలిభ్రాతృభావమునకుఁ బ్ర।బలయోగము గానకున్న
భౌమగురులు సం। ధిలిరేని వీక్షణాదిక। ముల చేత
న్భ్రాతృయోగమును జెప్పఁదగున్ ॥ గీ॥ విక్రమేశుం
డు రవియు పృథ్వీసుతుండు। సహజగతులైనచో నతి
సాహసుండు। జాతకుండగుకుజుఁడున్న భ్రాతయల్ప।
జీవియౌ సౌమ్యుఁడున్నను జేయుఁబిరికి ॥ క॥ అరుదా
రఁగవిక్రమమం। దిరమున స్వర్భానుఁడున్న దేవ గు
రుఁడు సు। స్థిరుఁడైన కేతువున్నను। గురుతరసాహ
సుఁడు జాతకుండగు నెన్నన్ ॥ క॥ అరయఁగ చంద్రుఁ
డు దానవ। గురుఁడు తృతీయంబునందుఁ గూడి వెల
సినన్। సురవైరి గురుని దశలోఁ। బరఁగును యో
గంబటంచుఁ బలుకఁదగు భుపిన్ ॥ *

వాహనభావఫలములు.

క॥ మనమలరఁగ వాహననా। థునకును మాతృ క
రుఁడగువిధుని సంబంధం। బు నెనసియుండిన నాతని।
జననికి దీర్ఘాయువండ్రు జ్యోతిషవేత్తల్ ॥ గీ॥ శశిచ
తుర్థాధిపతిగూడి దశమభాగ్య।లాభపంచమభవనంబు
లను వసింప। వాహనస్థానమునను స్వర్భానుఁడున్న।
జననికాయువు దీర్ఘమై దనరుచుండు ॥ ఉ॥ వాహ
నభావనాయకుఁడు వాహనరాశిని నున్నవేళ త। ద్గే
హము మూలకోణమయి గీర్తిలమాత సుదీర్ఘజీవియౌ।

వాహననాథుఁడుగా శశియువాహనగేహమునందుసం
తతా । రోహకులైన భూస్థలిని రూఢిగ మాతకు నా
యువల్పమా ॥ గీ ॥ బంధునేతకు శశికిసంబంధమబ్బి ।
యు_త్తమస్థానములనున్న నుడువిభుండు । క్షీణుఁడైయు
రరాజుఁడు మాతృగృహముఁజూచె । నేని మాతకు న
ల్పాయు వౌను దెలియ ॥ సీ ॥ బంధుగేహమున స్వ
ర్భానుఁడుండినను మాతకును దీర్ఘాయువౌ ప్రకటితము
గ । నబ్జారియుండిన నల్పుఁడౌబుధుఁడున్న జ్యౌతిషవి
ద్యాప్రచారమబ్బు । గురుఁడు సంస్థితుఁడైనఁ గూర్చు
తురంగంబు భృగుఁడున్నచో దివ్యగృహములబ్బు।మం
దుఁడున్నను ఛిద్రమందిరుండన్య దేశావాసియును కఠి
నాత్మకుండు ॥ గీ ॥ నానువాహనేశుఁ డార్యుండుసు
ఖమునఁ । బరఁగజాతకునికిపశుసమూహ । మంగలుం
గుమజేయు మంగళ శుభనాథు।లొకటఁగూడ క్షేత్ర
మొందుఁదెలియ ॥ క ॥ వాహనభాగ్యాధిపులకు ।వా
హనలాభములనొకటఁ బ్రకటంబుగ నా । రోహణము
గల్గెనేనియు । వాహనయోగంబు ప్రబల భాగ్యంబు
మహిణ ॥ ఉ ॥ వాహనభాగ్యనాయకులు వాహనపం
చమ మందిరాధిపుల్ । వాహనలాభనేతలును వాహ
నరాజ్యగృహేశులిమ్ముగణ । వాహనలగ్ననాథు లధి
వాసపరస్పర గేహులైన స । ద్వాహనభాగ్య మో

గములు వన్నెదలిర్పఁగ సంభవంబులౌ ॥ ఉ ॥ పంచ
మనేత లాభమున భాగ్యగృహంబుననైన నుండి య।
ప్పంచమరాశి లాభపతి భాగ్యగృహేశుఁడు నేని నుం
డినన్ । పంచమమందిరాధిపుఁడు భాగ్యయుతుండును
తద్గృహేశుఁడున్ । భవ్యంచిత రాజ్యసంపసితుఁ డైనను
వాహనభాగ్యయోగముల్ ॥ గీ ॥ వాహనాగార నా
థుఁడు వాహనమున । పంచమస్థాననేతయుఁ బంచమ
మున । నమరియున్నను భాగ్యలగ్నముల తద్గృ । హా
ధిపతులున్న భాగ్యవాహనము లలరు ॥ ఉ ॥ ఇమ్ముగ
భాగ్యసప్తమసుఖేశులు దేవగురుండు శుక్రుఁడు । నెన్న
నమ్మది భాగ్యలాభములు నెక్కొని భానుజు వీక్షణాది
యు । క్తమ్ముఁజెలంగి యున్నఁదగఁ దద్దశలందున నె
ప్పుడేని యం । దమ్ముగ దంతివాహనము తథ్యముసం
భవమౌ మహీస్థలిన్ ॥

పుత్రభావ ఫలములు.

క ॥ పుత్రస్థానాధిపతికి । పుత్రప్రదుఁడైన దేవపూజ్యునకును
సార్వత్రిక్షేత్ర్యాములకే । పుత్రప్రబలంబటంచు భువి నెన్నఁ
దగున్ ॥ గీ ॥ పుత్రరాశిని రవిరాహుబుధులుగూడ । జగతివి
షవైద్యుఁడును జ్యోతిషప్రవీణుఁ । డౌ బుధాచార్యరుఁ లు
న్న వేదాంతవేత్త । యమరగురుఁడున్న సుతులకల్పా
యు వగును ॥ క ॥ మానుగఁబంచమమునస్వ । ర్భా

నుఁడజస్రంబుఁగూడ బహు గూఢార్థ । జ్ఞాని తలఁప
తజ్జాతకుఁ డౌననవరతంబు శాస్త్రమార్గయభువిలోకన్ ॥
క ॥ సుతరాశినాయకుండును । హితబృందారక గు
రుండు నెలమిఁదలిర్పన్ । సతతంబునుచ్ఛమందిర । గ
తులైనను సుతులుభాగ్యఘనులగుమురిలన్ ॥

శత్రుభావఫలములు.

గీ॥ షష్ఠభావాధిపతితోడశత్రురోగ। కారులగు భూజరా
హువీక్షణముఖములు । గలిఁగెనేనియుఁ దజ్జాతకులకు
శత్రు। వులును రోగంబులును వృద్ధిఁబొందుచుండు ॥

కళత్రభావఫలములు.

సీ ॥ తెలియంగ సప్తమాధిపతితోఁ గారసంఘటకుఁడౌ
శుక్రు సంఘటన గల్గి । పాపగ్రహావిసంబంధ మబ్బక
యున్న నేకకళత్రంబు జోకమీర । క్రూర దృష్ట్యాదులు
గూడియున్నను కుటుంబస్థానమున సప్తమ స్థలమున ।
పాపగ్రహములున్న భార్గవుండొగిలాభ రాశినున్నను
నీచరాశినున్న । దారనాథుండునిధన షష్ఠద్వాదశములఁ।
నుండెనేనియు ద్వికళత్ర యోగమగును । భానుజుఁడు
వెంటనుండి స్వర్భానుఁడస్త । సంస్థితుండైన ద్వి క
ళత్ర సంభవంబు ॥ సీ ॥ ధనబంధు సప్తరంధ్ర వ్యయ
గతుఁడు భూసూనుఁడై భృగుఁడునుహీనుఁడైన । ద్వి
కళత్రసిద్ధి సంధిలు తద్ధనాదులకుజుఁడున్న ధనమునగు

రుఁడు సంస్థి । తుండైన ద్వికళత్రకుండగు నాలస్యము
నను సప్తకుటుంబములపతులును ।గవిధన సప్తమాగా
రముల్ జూచినఁదొడరి వారెందఱితోడనుందు ॥ గీ ।
రండఱు కళత్రములు సోదరంబులోన । వీరు పాపు
లు గాకను గ్రూరదృష్టి । లలిఁగలుఁగకున్న జీవకళత్ర
ములగు । ననఁగనొప్పును శాస్త్రశోధన జెలంగ ॥ క॥
జామిత్రగుఁడగు కవి కుల । భామినులకుఁబ్రతుకుఁ గో
రఁతఁబఱచును మిగులన్ । గాముకునిఁజేయుజాతకు ।
నీమహిశాస్త్రజ్ఞులెల్ల నేర్పడఁదెలియన్ ॥ మ ॥ అల
రన్సప్తమరాశి భార్గవుఁడు సప్తాశ్వాత్మజాలోకయు।
క్తులచేనున్నఁ గులాంగనారతుఁడు మందుండున్నఁజం
ద్రాత్మజుం । డెలమిన్నల్ల పరాంగనారతుఁడు దేవేశా
ర్యుఁడారూఢుఁడై । లలితంబౌ నిపుణత్వమిచ్చు జగ
తిన్లక్షింప నశాంతమున్ ॥ క ॥ మానాధిపతియుద్రవి
ణ । స్థానాధీశ్వరుఁడు మఱియు సప్తమ పతియున్ ।
మానుగ వాహనసంస్థితు । లైనను మనుజుఁడుపరాం
గనాసక్తుఁడగున్ ॥ గీ ॥ మఱియు నారయ సప్తమ
మందిరమున । రాహువున్నను నైపుణీరహితుఁడౌను।
బరఁగఁగేతువుఁగూడిన భార్యమాన । సంబు మిగులం
గ ధూర్తమౌ జగతిఁదెలియ ॥

ఆయుర్భావ ఫలములు.

చ॥ నిధనగృహాధినాథునకు నిక్కముసూర్యుజువీక్షణా దికం। బధిగతమైనచోమిగుల నాయువనందగు ధాత్రిలోఫ లన్। నిధనగృహంబునం దమశనినిల్చిన వేళనుజాతకుండున। త్యధికముసల్పజీవియగు నారసిజ్యౌతిషవేత్తలెన్నఁగన్॥

గీ॥ రంధ్రభావాధిపతిజన్మ రాశినున్న। నాయువల్పంబు మారకుండాతఁడెయగు। నష్టమవ్యయ షష్ఠస్థుఁడైనతని। దశను మారకమగు తదంతరములందు॥

సీ॥ అంత్యాధిపతిలోన నంత్యస్థులైన గ్రహములలో విత్తభావాధిపతియు। విత్తాధిపతిలోన విత్తస్థులైన గ్రహంబులలోన వ్యయాధిపతియు। నాశాధినేతలోన ధనాధిపతి వీక్షితులునుసంయుక్తతఁగలుఁగువారు। ధననేతలోననంత్యస్థానపతిసంయుతులునువీక్షితులునై జెలఁగువారు॥

గీ॥ వ్యయగతులు పాపులైనధనాధిరూఢు। లుతమయంతరముల ధనగతులు మిగుల। పాపులైన వ్యయస్థులైబగఁగుఖేచ। రంబులు తదంతరముల మారకులుదెలియ॥

గీ॥ ద్రవిణగతులైన పాపుల దశలలో వ్య। యాధిపతికి సంబంధులైనవారు। నాశగతపాప దశలధనపతియుక్తు। లైనపాపులు మారకులనఁగవలయు॥

క॥ మృతిభావాధిపులోనన్। మృతిభావస్థితులదశల మేదినిలోనన్। క్షుతభావస్థాంతరముల। క్షుతనాథాంతరము లందు క్షయమగుఁ దెలియన్॥

క॥ క్షుతభావాధిపులోనన్ ।క్షుతభావస్థితుల దశల జగతీ స్థలిలో । మృతిభావస్థాంతరముల । మృతి నాథాంతర ములందు మృతియగుఁదెలియన్ ॥ క ॥ క్షుతభావాధీ శునిలో । మృతిభావాధీశఖేట మిళితేక్షితులున్ । మృ తిభావాధీశునిలో । క్షుతపతి సంబంధులనఁగఁజనుమృ త్యుకరుల్ ॥ ఉ ॥ భార్గవసౌమ్యులిద్దఱికిఁబంచమ గే హామునందు నెమ్మి సం । సర్గముగల్గెనేనిఁ దగసౌమ్యు నిలోన భృగుండు క్రమ్మఱ । న్భార్గవులోన చంద్ర జుఁడనందగు మారకులంచువారి యం । తర్గత భుక్తి కాలములఁదద్దయు జాతకవేత్తలెన్నఁగన్ ॥ గీ ॥ తర ణిసంభవుఁడాధిపత్యంబుచేత । సౌమ్యుఁడైనను మార కసంజ్ఞగల్గ । భూసుతుండునుపాపుఁడై పుత్రగేహ। మునను గూడిన మారకులనఁగవలయు ॥ గీ ॥ అరయ జాతకములకు షష్ఠాష్టమాధి । పతులతో భూసుతునకు సంబంధమబ్బి । తద్దశాంతర్దశలలోనఁదలఁప మార । కముఘటిల్ల శిరఃఖండనము ఘటిల్లు ॥ క ॥ నవమస్థా నాధిపతికి।రవిసంబంధంబుగల్గరహితంద్రికినా।యువుదీ ర్ఘమునవమంబున।రవిగూడిననల్పమాధరాస్థలినెన్నన్॥

భాగ్యభావ ఫలములు.

గీ ॥ భాస్కరుండును భాగ్యాధిపతియు లా భ । గతులయిన జనకునికి దీర్ఘమగునాయు । వర్క

జూఁడు వారిఁజూడ మధ్యమముతద్గ్ర । హములుభాగ్య
గుతైన నల్పాయువగును ॥ సీ ॥ రవిభాగ్యపతియంత్య
రాశిస్థులైనను రవి మేషరాశిని గలసియున్న ।భాగ్యా
ధిపతిరిప్ఫ భావమునందున్న ద్వాదశాధిపతి తద్రాశి
నున్న । నంత్యాధినేత సురాచార్యుఁడును నాశ రాశి
స్థులైనను రహిఁజెలంగ । పరఁగనాతనితండ్రి భాగ్య
వంతుండగు భాగ్యవ్యయాధిపుల్భానువెనసి ॥గీ॥ ద్వా
దశంబుననున్నను దండ్రిమిగుల । భాగ్యకుండగు మ
ఱితండ్రి భాగ్యహీనుఁ । డగును దులయందుసూర్యుఁ
డధిగతుఁడైన । నొకధనుర్లగ్నజాతకులకును దక౯ ॥
సీ ॥ రాహువుదశలోన రవి కేతుశనికుజాంతర్దశలును
కేతుదశను రాహు । రవికుజశన్యంతరంబులు రవి దశ
నారి౯ కేతు కుజ రాహ్వంతరములు । కుజదశ భాను
భానుజ కేత్వంతరములు మఱియును రవిజుదశను । రవి
కేతు భూమిజ రాహ్వంతరంబులు నారసినను పితృ
మారకములు ॥ గీ ॥ రాహుదశరాగనున్న ధరా తన
యద । శాంతసమయమునను తండ్రికరయనిధన। మఁగు
నుసర్వగ్రహముల మహాదశలను । నగును పితృ మార
కములు రాహ్వంతరములు ॥ క ॥ తనయులజాతకము
లమీ । దనుమగ్గురు నల్వురికిని దైవఘటనచే । తను
రాహువుదశయేకం । బున సంధిల జనకునపుడు బో

రిగొనుఁదెలియఁగా ॥ గీ ॥ భాగ్యరాశ్యధిపతి లాభ భావమునను । మఱియుఁదద్భావనాయకుఁడరయభాగ్య । సదనముననున్న భాగ్యంబుసరగతద్వ । యాధి పతులకు సంబంధమైనశుభము ॥ సీ ॥ ధనభావనేతపుత్రస్థానమున పుత్రభవనాధిపతి ధనభవనమునను । ధనపంచమాధినేతలు ధనపుత్రరాజ్యములను భాగ్య లాభములనైన । కోశాధిపతిలాభకూటమునను ద దధీశుండును ద్వితీయవాసమునను । ధనలాభనాథులిద్దఱు రాజ్యముననున్న నిధిభాగ్యయోగంబులేపుమీర ॥ గీ ॥భాగ్యనాథునితోధన పంచమాధి । పతులలోనొకరైన నసంబంధమున్న । ద్రవ్యయోగంబటంచు తద్గయునెఱుంగ । వలయు జాతకవేత్తలువలనుమెరయ ॥ గీ ॥ జననరాశ్యధిపతి యస్తసదనమునను । నున్నతద్దశ స్వార్జిత యోగమగును । భాగ్యరాశ్యధిపతియస్తభవనమునను । నున్నస్వార్జితభాగ్యంబునెన్నవలయు ॥ గీ ॥భాగ్యనాథుఁడు సప్తమభవనమునను । సప్తమాధీశుఁడును భాగ్యసదనమ్ముండు । బరిఢవిల్లిన స్వార్జిత భాగ్యదార । భాగ్యయోగంబులెప్పుడుఁబరగుచుండు ॥ గీ ॥ సౌమ్యుఁడు కుటుంబనాథుఁడై షష్ఠభావ । గతుఁడయిన జ్ఞాతిధనము బ్బఁగాకషష్ఠ । భావగతమాతుర్ఁడైనను పరఁగనతని । దశనెపుడు జ్ఞాతిభాగ్యంబు దనరుఁదెలియ ॥ గీ ॥ జా

తకములకు భాగ్యపంచమములందుఁ । దగ్గ్రహావళ్లియు
చ్చులై దనరుఖేట । ములువసించినచో లగ్నమ్మునను
శియుఁ । గూడియున్నను భాగ్యంబు కొంతయుగల్గు
క ॥ మృగరాశిదకటఁ దకిటన । వగురాసుల్లఁబుట్టువా
రికల భాగ్యేశుం । డొగియష్టమస్థుఁడైనను । జగతిఁ
యోగంబుసేయఁజాలండెందుఁ ॥ గీ ॥ భాగ్యనాయ
కుఁడష్టమభవనమందు । నున్న నాతని దశలోన యో
గహైన్య । మగును దేవగురుండు భాగ్యపతి యగుచు
నష్టమంబుననున్న యోగ్యంబు దెలియ ॥ క ॥ అష్టమ
భాగ్యాధిపులకు । దృష్టియుతము గల్గ నష్టమేశుని దశ
యు । త్రుష్టము భాగ్యేశునిలో । నష్టమనాథాంతర
మున నతిహీనమగుఁ ॥ గీ ॥ సప్తమస్థానపతికి నష్టమ
గృహాధి । పతికి సంబంధమున్ననుబరఁగ జాత । కుఁ
కు భాగ్యంబుగల్గిన కొంతదడవు । మిగులదారిద్ర్యమను
భవంబగును దెలియ ॥ గీ ॥ కర్మభావాధిపతి జీవకర
తుఁడైన । జాతకుఁడుకర్మఠుండగు షష్ఠరంధ్రవ్యయా
గతుఁడైన వ్యయమునఁబరఁగనేని । జాతకుఁడు కర్మ
హీనుఁడౌజగతిలోన ॥

రాజ్యభావఫలములు ॥

సీ ॥ భాగ్యరాజ్యస్థానపతులు స్వకీయభావగతులై
నఁబరస్పర గతులైనఁ । దదుభయంబులలోనఁదగ

గ్నసప్తమ స్థానంబులను నెచ్చటేనియున్నఁ । బంచ
షష్ఠాగ్న్యాధిపతులుగూడుక రాజ్య పంచమంబులలోనఁ
బరిఢవిల్ల । రాజ్యాధిపతిలగ్న రాశినిలగ్నాధినేత రా
జ్యంబున నిలిచియున్న ॥ గీ ॥ షష్ఠసప్తమలగ్న రాజ్య
పతులెనసి । విమలతరముగ కేంద్రకోణముల నొకట ।
నుండిరేనియు నివిరాజయోగములని । తెలియవలయు
వసుంధరాస్థలిని జనులు ॥ చ ॥ రవిగురుమంద భౌము
లు తిరంబుగ నుచ్చగృహంబులందు స । న్నివసనకు
లైనవేళ రజనీకరుఁడాంగిరసాభియుక్తుఁడై । గవియు
చరంబులౌ మకర కర్కటమేష తులాఖ్య లగ్నసం ।
భవులకు రాజయోగములు ప్రాప్తములౌనువసుంధరా
స్థలిన్ ॥ చ ॥ అమరగురుండు నార్కియు ధరాత్మజుఁ
డున్నతతంబునుచ్చ గే । హములవసించి చంద్రుఁడు
సురాధిపపూజ్యయుతుండునైనతౌ । ళిమృగ కుళీరజ
న్ములకు లేమిదొలంగిన చాచు రాజయోగము లెపుడు
న్గెలంగును జగంబున జ్యోతిషశాస్త్ర పద్ధతిన్ ॥ గీ ॥
కర్కటకమునఁజంద్రుఁడు నార్కితులను । మృగము
నను భూసుతుఁడు రవిమేషరాశి । నున్నచో మేషము
కర తులోద్భవులకు । రాజయోగములౌను ధరాతల
మున ॥ క ॥ మకరంబునందునంగా । రకుఁడు న్మతి
మేషరాశి రవియున్నరుశీ । తకరులు కుళీరమునవో ।

గ కరులు మేష శశి గృహమకరజన్ములకుఁ ॥ గీ ॥ ఖ
గుఁడు మేషంబునందుఁ గర్కటకమునను । జంద్ర గు
రులును, తౌళిని శనిఁ జెలంగ । భాగతౌళికుళీరాది జా
తకులకు । రాజయోగంబులౌనుధరాతలమున ॥గీ ॥ తె
లియ రాజ్యాధిపతికి తృతీయలాభ । గేహముల మేలు
గల్గదాంగిరసుఁడరయ । రాజ్యపతిద్వైన విక్రమ రాశిఁ
దకర్కు । ననుచు పెద్దలు జెప్పుదురవనియందు ॥ గీ ॥రా
జ్యలాభాధినేతలు ప్రకటితముగ । వీక్షణాదకయుక్తు లై
వెలయలాభ । నాథుదశ యోగమారాజ్యనాథు లో
న । లాభనాథాంతరము మిగులంగఁజేడును ॥ గీ ॥ప
రఁగ రాజ్యతృతీయాధిపతులు యుక్త । లైన వీక్షితు
లై నరాజ్యపతియోగ । హీనుఁడగును తృతీయ గేహ
శుఁడరయ । యోగకరుఁడగుఁదలఁపగ నుర్విలోన॥గీ॥
రాజజాతకముల కెల్ల రాజ్యపతితృ । తీయభావస్థుఁ డై
నను దెలియరాజ । యోగహైన్యంబు తద్దశ రాగ వచ్చు
జేయుఁ। బరచుఁదజ్జాతకునికిల బంధనంబు ॥ గీ ॥ రా
జ్యనాథుండు విక్రమరాశినుండి । షష్ఠభావాధినేత వీ
క్షణాముఖముల । నలరదాయలచేత రాజ్యంబు నెల్ల ।
నాక్రమింపంగఁబడి బంధనాదులబ్బు ॥ *

లాభభావఫలములు.

మ ॥ సరవిఁ జీవుఁడుపాంత్యగుం డయిన జ్యేష్ఠ

భ్రాతృనాశంబగున్ । ధరణీసూనుఁడు లాభయుక్తుఁ
డయి మార్తాండాత్మజాలోకనం । బిరవొందన్మటిదా
హసంస్థితుఁడునై పృథ్వీసుతుండేనిభ్రా । సహరజుం
డేసిఁగనుంగొనన్ భువిని జ్యేష్ఠభ్రాతృ హీనంబగున్ ॥

వ్యయభావఫలములు.

గీ ॥ కావ్యుఁడంత్యస్థుఁడైన యోగంబు మీన । ల
గ్నఘటలగ్నజాతకులకునుదకఁ । కోశనాథుండు వ్య
యరాశిఁగూడ యోగ । ఫలమునొసఁగఁడు మేషోద్భ
వులకుఁదకఁ ॥ గీ ॥ భార్గవుండు వ్యయస్థుఁడై బరఁగె
నేని । దారభాగ్యంబు శశివ్యయస్థలగుఁడైన । మాతృ
భాగ్యంబు కుజుఁడు తన్మందిరమున । నున్నచో భ్రా
తృభాగ్యవశానుర్వ్యలోన ॥ గీ ॥ వ్యయగృహంబున నె
పుడు స్వర్భానుఁడున్న । వ్యయగృహాధీశుతోఁడ సం
బంధమున్న । జాతకుఁడు ధర్మవంతుఁడౌ కేతు విటుల ।
బరిఢవిల్లిన సుజ్ఞానవంతుఁడగును ॥ గీ ॥ పంచమస్మర
భాగ్యాధిపతులవలన । యాత్రలరసుట వారు జలా
ఖ్యరాసు । లందునున్నను వారిదశాంతరముల । గల్గు
భాగీరథీస్నానఘటనభువిని ॥ గీ తను రిపు స్థానపతుల
మార్తాండుఁడెనసి ।యున్నజ్వరగండమాజందుఁడున్న
నుదక । గండమాభౌముఁడున్న ఖడ్గవ్రణాది । కరము
బుధుఁడున్న పైత్యరోగంబుఁజేయు ॥ క ॥ శనిగూడఁ

జో*రభయమగు । ననిమిషగురుఁడుండినన గు నారోగ్య
ము త । త్తనురిపు పతుల తమధ్వజు । లెనసిన సర్ప
భయమనుచు నెన్నఁగవలయున్ ॥ *

వ ॥ మఱియు మేషాదిద్వాదశలగ్న సంభవులకును
వేత్వేఱ కొన్ని శుభాశుభయోగంబులు వివరించెద॥

అందు మేషలగ్న జాతకులకు.

క ॥ సురుచిరజన్మము నను భా । స్కరుఁ డధివా
సుండునగుచు కడు వేడ్కసుధా । కరుఁడు కుళీరంబు
న సు । స్థిరుఁడైనను రాజయోగ సిద్ధియగు మహిన్॥

సీ ॥ భూమిపుత్రుఁడులగ్న మునశుక్రుతోఁగూడ రహి
భాగ్యమిచ్చి మారక మొనర్చు । కోశస్థుఁడైనచో గు
రుశుక్ర సంబంధియైనను మంద చంద్రార్కశుక్ర। యు
తవీక్షణుండైన యోగించు విక్రమ స్థానస్థుఁడై యోగ
హీనుఁడౌను । పాతాళమునను గీష్పతి సంయుతాదులు
గల్గిన యోగంబు గల్గుమఱియు ॥గీ॥ పుత్రగేహంబునను
భూమిపుత్రుఁడుండి।పరఁగ దేవగురుండు లాభగతుఁడ
గుచు । నున్న భూసూనుదశ భాగ్యయోగమగును । గు
రుదశను యోగహైన్యంబుఁ గూర్చుఁదెలియ ॥ క ॥ అ
రిభావంబున సౌమ్యుఁడు । ధరణీనందనుఁడుగూడఁ ద
ద్దశలనుత । న్నరునకుమశూచకాదిక । గురుతరశస్త్ర
వ్రణాళిఁగూర్తురుమహిలోన్ ॥ సీ ॥ జామిత్రమునభూ

మి జన్మ౦డుభార్గవ సంయుతాకులనున్న స్వల్ప ధన
ము । గల్గుసార్జితపుభాగ్యంబున నష్టను స్థానంబునను
యోగహీనుఁడౌను । దర్గ్రహంబుననున్నఁదగ సూర్య
శుక్ర సంబంధమబ్బినస్వీయఫలమునొసఁగు । నవమం
బునను శుక్ర రవిగురులుండి సప్తమమున నారిఁ యుఁ
డన సేనేని ॥ గీ ॥ యుర్వీసూనుండు మిక్కిలి యోగ
మిచ్చు । భార్గవారుఁలు లగ్నసంసర్గులైన । దేవగు
రువీక్షణమున విభావసుండు । నదిగలుంగక కవిఫలప్ర
మంఁడుఁభుపిని ॥ చ ॥ తలకొనిసౌమ్యశుక్రహరిదశ్వులు
పాంత్యగృహాధివాసులై । యలరినఁ దర్గశల్ శుభము
లౌ రవిరాహుశనుల్ తృతీయవా । సులయిన రాహు
కాలమున శోభనభాగ్యము విక్రమంబునం । దలి నిపు
ణత్వముల్ గలుఁగుఁ దక్కఁవయౌనది సౌమ్యుఁడుండి
నన్ ॥ క ॥ కవి సంక్రందనగురుఁడును । రవిసంయు
క్తతఁజెలంగి రాజ్యమునను స । న్నివసితులైననొకని
దశ । భువిగంగాస్నానసిద్ధిఁ బొందును దెలియన్ ॥
క ॥ అరయఁగ నీలగ్నంబుల । నరులకు కోశాస్త గే
హ నాథుఁడగునిశా । చరగురుఁడుమారకుండగు । మ
తిభాగ్యాధిపతియుదశమంబున నటులౌ ॥ గీ ॥ భా
గ్యరాజ్యాధిపతులు సంబంధమాత్ర । మనుజాతకున
కు యోగమును లభింపఁ । జేయఁజాలరు మఱి యో

గసిద్ధులరయ । వాహనసుతాధిపతులసంబంధమునను ॥

వృషభలగ్నజాతకఫలము.

సీ ॥ రౌహిణేయుండు భార్గవుఁడు లగ్నస్థులై గురుఁడు సప్తమరాశిఁగూడియున్నఁ । దదోౖహిణీ సూనుదశమికిరిలి నియోగ మాభృగుసౌమ్యులట్లలరి గురుఁడు । మృగరాశినున్నసౌమ్యగురుదశలలో ధనభాగ్యయోగముల్ దనరుసౌఖ్య । భాస్కరులటులుండిభార్గవచంద్రులు విక్రమంబుననున్న శుక్రసౌఖ్య ॥ గీ ॥ దశలభాగ్యంబు స్వల్పభుధనముగల్గు । మస్తమునఁ జంద్రశుక్రులు సౌమ్యజీవు । లాయమునసున్నబుధజీవు లరయధనము । నోసఁగుచురుమికిరిలినిభాగ్య మొసఁగుఁ గవియు ॥ గీ ॥ వాహనమున శశి నివాసకుంభైనను । జీవసౌమ్యదృష్టిఁ జెందెచేని । చంద్రదశనుయోగ సంభవంబగువేడ్కరఁ । గుజుఁడు సప్తమునఁగూర్ప్ప మేలు ॥ క ॥ ఘనతరముగ రంధ్రాధియా । ధినేతయై బరగు నట్టి ధిషణుండు వ్యయం । బున నధివాసకుఁడై యొ । ప్పిననరునకు యోగమునులభింపఁగఁ జేయుర్ ॥ గీ ॥ అరుణసూనుండు భాగ్యరాజ్యాధినాథుఁ । డైన హరిదశ్వ సౌమ్యగ్రహములనొకరి । నైన సంబంధ మబ్బక నతిశయింపు । యోగమీఁజాలఁ డెన్నఁడు నుర్విలోన ॥ సీ ॥ చంద్రాత్మజునను దేవేంద్రపూజ్యునకుసంబం

ధమున్ననుపరస్పరసువీక్ష । ణంబున్నమిగులధనంబుఁ
డు నెపుడువసుంధరాసూనుసంబంధమైన । నన్యోన్య
వీక్షణంబైనవారికిఁగల్గ ధనయోగమల్పమై దనరుచుం
డు ॥ గీ ॥ ధిషణచంద్రబుధ ధరిత్రీతనూజులకును । గ్ర
ఆకి సంబంధంబు గూడియున్న । సుర్విసూనునిదశ ధ
న యోగమగుచు । గురుదశను మిశ్రయోగంబుఁ గూ
ర్చుమఱియు । సౌమ్యదశబుణ యోగంబు సంఘటి
ల్లు । జాతకునకు వసుంధరాస్థలిని దెలియ ॥ క ॥ వసుం
దధరానందన శశి । నందనులు తపోగృహంబు నసుద
ముఁడుఘటం । బందున్నరాహుకుజదశ ।లందునుగం
గానియాత్ర లబ్ధిధరిత్రిన్ ॥ *

మిథునలగ్నజాతకులకు.

చ ॥ శశికుజభార్గవుల్ద్రివిణ సంయుతులైనను వే
డఁ తోఁడన । య్యశనుదశన్ ధనాగమము సుజ్జ్వ
లరీతినొసంగు నెప్పుచం । ద్రశనులు రంధ్రయుక్తులయి
ద్రవ్యగృహంబున భూజుఁడున్నఁద। ద్దశధనభాగ్యముల్
వెలయును దద్దయు నారిఁదశన్ విహీనమా ॥ ఉ ॥సౌ
రిధరాసుతుల్ద్రివిణ సంగతులై ద్విజరాజుసంతతం ।
బారయ రంధ్రరాశిగతుఁడై జెలఁగన్మనుజాళికెల్లత ।
త్సౌరి ధరాతనూజులదశ ల్ఘటనం బగునేని నందుని ।
స్సౌరితకోశుఁడై పిదప స్వల్పధనంబు గలుంగు నిమ్ము

ల౯ ॥ గీ ॥ అర్క బుధులు దృతీయస్థులైనబుధుఁడు
యోగకరుఁడౌ మృగాంకుఁడు భూభవుండు । నరయ
లాభంబునందుండి యారి భాగ్య । సదనగతుఁడైన
బహుధనమొదవుఁదెలియ ॥ గీ ॥ భాగ్యరాజ్యాధిపతు
లు సంబంధమాత్ర । మునను జాతమునకు యోగము
ను లభింపఁ । జేయఁజాలరు యోగంబుఁజేతురరయ।
వాహన సుతాధిపతుల సంబంధమునను ॥ గీ ॥ అర
య నీలగ్నజులకు సుధాంశుఁడెపుడు । మారకముఁ జే
యఁడెందును మఱియుపాంత్య । భవనగతుఁడౌచుసౌ
మ్యుండు బరఁగెనేని । తలఁప నన్నలతో విరోధంబుగ
ల్గు ॥ క ॥ గురురవిసుతులు సుకృతము । దిరమున న
ధివాసులైన ధిషణునిదశనై । న రవిసుతుని దశనైన
ను । వర గంగా స్నానసిద్ధి వడయును వేడ్క ॥ *

కర్కటకలగ్నజాతకులకు.

క ॥ అనవరతము శశిలగ్నం । బుననుండియు సూ
ర్యసౌరి భూతనయాంమ । ర్త్యనికర గురుల నొకరు
తుం । గనివాసులునైన యోగకరులగుచురిల౯ ॥సీ॥
జన్మలగ్నమున భూజన్ముండు రాజ్య గేహమున సుధా
కరుంకమరిదేవ । తాచార్యుఁడును దానవాచార్యుఁడు
ను భాస్కరుంమను భాగ్యంబుననుండిరేని । చంద్ర
భూపుత్ర దేవేంద్రపూజ్యులు కుటుంబస్థులౌచునుబంచ

మస్థలమున । భార్గవుండరఁసంసర్గుఁడైనను ద్రవ్యవం
తుఁడు బహుభాగ్యవంతుఁడగును ॥ గీ ॥ లగ్నమున ని
ర్జరగురుండు లగ్నుఁడగుచు । చంద్రుఁడును భార్గవుం
డును జంద్రసుతులు ।బమనొకంటను రవిరాజ్య సద
నమునను । స్థితులైన సాహసుండుభూపతియునగును॥
చ ॥ విధుతనయుండు భార్గవుఁడు వేశ్మమునం దధివా
సులైనచో । బుధదశ భార్గవాంతరముఁ బొల్పగు వా
హనమున్నటెల్లుత। ద్విఘుసుతభార్గవుల్సుతుని వేశనసం
స్థితులైనయట్టిచో । బుధుఁడును రిప్ఫభావమును బొం
దిన శుక్రుఁడు యోగకారుఁడౌ ॥ క ॥ సుత రాజ్యా
ధిపుఁడగుభూ । సుతుఁడు స్వగేహంబునందు సుస్థిరుఁ
డైనన్ । దితిసుతగురుఁడు ధనవ్యయ । గతుఁడైనను
దెలియయోగ కరులగుచురిలన్ ॥ గీ ॥ రాజ్యమునభూ
మిపుత్రుఁడు రవియునెనయ । ప్రబలధనవంతుఁడగు ష
ష్ఠభాగ్యనాథుఁ। డైన బృందారకార్యుఁడెందేని ను
న్న । మిగులయోగంబుఁజేయుఁడు జగతిలోన ॥ గీ ॥
రవియుఁజంద్రజుఁడును దేహరాశి భృగుఁడు । భాగ్య
మున లాభమున చంద్ర భౌమగురులు । నిలువ రవికు
జదశలను నిర్ధనమగు । స్వర్గురుఁడుమారకుఁడగు మేష
గతుఁడైన ॥ క ॥ గురుకుజులేకాదశను । స్థిరు లగుచు
విధుంతుమంపు దినకరజుంపున్ । వరపుత్రరాశిఁ గూ

డిన। ధరగంగాయాత్రమహిజదశలోనబ్బున్ ॥ క ॥గు
రుభానుతములు సుతమం । దిరమున మఱిజన్మమునను
దినకరజుఁడును । స్థిరుఁడైన గురునిదశభా । స్కర త
నయాంతరము త్రిపథగాస్నానముగున్ ॥ *

సింహలగ్నజాతకులకు.

గీ ॥ భానుబుధభూమిజులకు సంబంధమున్న । మి
గుల ధనవంతుఁడతఁడగు జగతిలోన । తద్గ్రహంబు
లు తనువునఁ దనరసౌమ్య । దశ ప్రబల యోగము
ను బహుధనముఁగల్గు ॥ క ॥హరిదశ్వసౌమ్యవాసవ।
గురులకు సంబంధమున్నఁ గూర్చుధనంబున్ । తరణికి
జందాత్రిత్మజునకు । ధరసంబంధంబుఁగల్గ ధనమల్పము
గున్ ॥ సీ ॥ భార్గవగురుల సంబంధం బునను యోగ
భంగమా భాగ్యాధిపతికి రాజ్య । పతికిసంబంధంబుఁబ
రఁగినయోగంబు మిక్కిలిగల్గదు నిక్కువముగ । భ్రా
తుఁడు తృతీయగేహగతుఁడైనను యోగమిచ్చు రా
జ్యంబున నిడఁడు తెలియ । లాభవ్యయాధీశులకును
సంబంధమున్నను మఱిలాభాధినాథుఁడనుజ ॥ గీ ॥ రి
ప్ఫగతుఁడైన యోగమా రిప్ఫభావ । గతుఁడుశశియై
న నిర్ధనకారియగును । రిప్ఫగేహంబునందుసౌరి కుజు
లున్న । సౌరియోగంబొసఁగు ధరాస్థలిని తెలియ ॥*

కన్యాలగ్నజాతకులకు.

గీ ॥ చంద్రభృగునందనులకు సంసర్గమున్న । వీ
క్షణంబొకరిదొకరికి వెలసియున్న । మిగుల ధనయో
గమౌ నుదేవగురు భృగులు । బంధుయుతులైనఁ దర్ద
శల్బరచుశుభము ॥ క ॥ఇనశశిభృగులకుఁబొంద్గై । న
ను మఱియన్యోన్య వీక్షంబైనఁజెలం । గినవరుసను ద
ర్దశలం । మనుధనసమసిర్ధనములుదొడరును దెలియన్॥
గీ ॥ చంద్రుఁడును దైత్యగురుఁడును సప్తము మున ।
నుండిరవిగురులుచ్చలనున్న భార్గ । వగురుదశలను న
ల్పురై దుగురుజీవ । భార్యలు గలుంగుదురు శాస్త్రప
ద్ధతిగను ॥ క ॥ ఇనతనయుఁడు తనుభావం । బుననుం
డిన జాతకుండు బొందునుభువిత । చ్ఛనిదశను వాత
సంకట । మును జ్యోతిశ్శాస్త్రసార మును దెలియం
గన్ ॥ క ॥ హరిదశ్వపుత్రభార్గవ । సురగురువులు కుం
భరాశి సుస్థిరులైనన్ , గురుదశ భార్గవశన్యం । తర
ముల గంగాప్లవనము తథ్యముగలుఁగున్ ॥ *

తులాలగ్నజాతకులకు.

క ॥ జనన్మంబగుతొళ్లినిరవి । తనయుండుకుళీరమున
సుధాకరుఁడున్నన్ । ఘనతరముగఁదన్నరునకుఁ । బను
పడుయోగంబుశాస్త్రపద్ధతిమీరన్॥ సీ॥జన్మమునసుభా
నుసౌమ్య భార్గవులునివసితులైననుభాగ్యవంతుఁడౌను।

భాను చంద్రజ భౌమ భాస్కరసుతులున్న బహుభా
గ్యయోగంబు పరిఢవిల్లు । కిరితోఁచంద్రుండు వెలయ
సంబంధియై యుండెనేసియు రాజయోగమగును। హ
రిదశ్వబుధశుక్ర హరిదశ్వజులులగ్న సహితులై శని
కుజుల్ సప్తమమున ॥ గీ ॥ నుండి బుధదశ రారాజ
యోగమగుచు । ద్రవ్యయోగంబునుగలుంగు ధర్మము
నను । శశియుగురుఁడష్టమంబున సౌమ్యభూజు । లా
యముననున్న భూపతియగును సువ్వె ॥ గీ ॥ భాగ్య
రాశ్యధినేత లాభముననున్న । మిగులనాయువు తం
డ్రికి జగతిలోన । భాను సౌమ్యుల వ్యయరాశిఁ బరఁ
గ సౌరి । దృష్టిగలిఁగిన కొరఁతని తెలియ వలయు ॥
చ ॥ అమరగురుండు యోగకరుఁడౌ శని యోగవిహీ
నుఁడౌను స । ప్తమధనభావనాథుఁడగుభౌముఁడుమృ
త్యుకరుండుగాఁడు జ । న్మముననుగూడియున్నఁ గవి
మారకుఁడౌను గురుండు షష్ఠభా । వమున వ్యయంబు
నఁ శశి నివాసకులైన గురుండుయోగ్యుఁడౌ ॥ గీ ॥
గీ ॥ భానుపుత్రసౌమ్య భౌమజీవులుకుంభ । రాశిఁగూ
డి తముఁడు రాజ్యయుక్తుఁ । డైన రాహునిదశ యం
దు గంగాస్నాన । సిద్ధి గల్గుననుచుఁ జెప్పఁబడియె॥ *

వృశ్చికలగ్న జాతకులకు.

క ॥ గురు భృగులు జన్మమున ను । స్థిరులై నను

శుక్రదశయు దినకరనక్తం । చరగురుబుధు లస్తమున
ను । బరఁగిన బుధదశయుభువిశుభములగుఁదెలియన్ ॥
చ ॥ గురుబుధు లేకగేహమునఁ గూడిననైనను వారికి
న్వర । స్వరమవలోకనంబయిన భాసిలమిక్కిలి ద్రవ్య
యోగమా । నరయఁగ వారు శుక్రయుతులైనను భా
ర్గవ శీతభానుజా । పరగురువుల్ ధనాన్వితు సమస్థి
తు నిర్ధనుఁజేతు రెప్పుడున్ ॥ గీ॥ సౌమ్యుఁడాంగిరసుం
డు పంచమగృహంబు । నందుఁ జంద్రుఁడు లాభంబు
నందునున్న । బహుధనంబును భాగ్యంబుఁబరఁగువిక్ర।
మమున గురుఁడున్న నౌదార్యమమరుమిగుల ॥ క ॥న
వమస్థానంబునకే । తువు దేవగురుండు మఱి విధుం
డున్ననువా । నవగురుదశ యోగము కే । తువు ద
శ నవయోగమెపుడుఁదొరకొనుఁదెలియన్ ॥ *

ధనుర్లగ్న జాతకులకు.

క ॥ శనికుంభరాశిగతుఁడై । ననుయోగమొసం
గుమనుజునకు సతతంబున్ । శనిదశను భృగుఁడుభృ
గుదశ । శనిశుభమొసఁగుదురుశాస్త్రసమ్మతిమీఱన్ ॥
గీ ॥ భాస్కరుండు భృగుఁడు భాగ్యరాశినిశని । కుం
భరాశియందుఁగూడసౌరి । దశనుభాగ్యయోగధనయో
గములుగల్గు । లాభరాశిశనియు లాభమొసఁగు ॥గీ॥
కుజుఁడు సూర్యుండు సౌమ్యుండు కుంభరాశి । యం

దు రాహువుసింహంబునందునున్న । తమున దశనైన
మఱివీరిదశలలోన।నై నభాగీరథీస్నానమబ్బుఁగంటె॥*

మకరలగ్నజాతకులకు.

చ ॥ అమరగురుండు లగ్నమున నాసుర పూజ్యుఁ
డు భూసుతుండు లా । భమున వసింప జీవుదశపట్టి
న యానము భాగ్యమూలభా । గ్యమును గలుంగుభా
స్కరసుధాంశుబుధుల్ తనురాశినుండి రి । ష్ఫమున
భృగుండునున్న నిజభాగ్యము భాగ్య ధనంబు వచ్చె
డిన్ ॥ గీ ॥ జన్మరాశిని శుక్రుండు చంద్రజుండు ।నుం
డి సుతరాశి చంద్రుఁడు నుండిసురగు । రుండు చం
ద్రునిఁజూడ నుద్దండలీల । మండలేశుండగునతండఖం
డముగను ॥ క ॥ సుతరాజ్యాధిపుఁడగుకవి । సుతరా
శిని గూడియున్న శుభమిడుదశను । స్థితుఁడైనను శు
భమిడుఁడు జ । గతిలోపల శాస్త్రవిదులు కథియిం
చు గతిన్ ॥ గీ ॥ షష్ఠ భాగ్యాధిపతియైన సౌమ్యుఁ డె
వుడు । మిగుల యోగంబుఁ జేయును జగతిలోన ।న
రయ తద్భాగ్యనాయకుఁడష్టమంబు । నందు నున్నను
యోగించు నతిశయముగ ॥ గీ ॥ మందసౌమ్యులు భా
గ్యంబునందునున్న । భాగ్యయోగంబగు కుళీర భవన
మునను । భాకరుండును మృగరాశిధాత్రిజుండు ।నుం
డిరేనియు భువిరాజయోగమగును ॥ క ॥ దివిజ నిక్కర

గురుఁడును రా । హువునంత్యగృహంబునందునున్నత
జేని రా । హువు యోగంబొసఁగును త । ద్దివిజ గు
రునికంటె మిగుల ధీవరులెన్నన్ ॥ *

కుంభలగ్నజాతకులకు.

చ ॥ రవిబుధభార్గవుల్ జననరాశిని రాజ్యగృహం
బునందు రా । హువు నధివాసులైన తముఁడుజ్జ్వల
యోగమొసంగుతద్దశన్ । రవిబుధగీష్పతుల్ సహజ
రాశిని సంస్థితులైన యట్టిచో । రవిశుభకారకుండగు
ధరాస్థలి జ్యోతిషశాస్త్రపద్ధతిన్ ॥ క ॥ బుధ భూమిజ
మార్తాండులు । నిధనాఖ్యగృహంబునందు నివసితులై
నన్ । బుధదశను గలుగుభాగ్యం । బు ధరాసుత శుగు
లదశల పొసఁగునశుభముల్ ॥ క ॥ రవి బుధ శుక్రులు
పంచమ । భవనంబుననుండి లాభ భవనమునందున్ ।
దివిజగురుఁడున్న బుధదశ । భువిభాగ్యము మిగుల ద్ర
వ్యమును సమకూరున్ ॥ గీ ॥ అరయ రాజ్యేశుఁడౌగి
తృతీయాధినేత । యైనకతమున భాగ్యరాజ్యాధిపతుల ।
కున్ని సంబంధమబ్బిన యోగమతిశ । యంబు ప్రాప్తింబుఁగాదుశాస్త్రంబుఁదెలియ ॥ క ॥ దినకర సూ
నుండును భృగు । తనయుండును లాభముననుం దనరి
న వేళన్ । దనుజాచార్యుఁడు మారక । మొనరించును
దెలియ జలధరోద్భవులకిలన్ ॥ *

మీనలగ్న జాతకులకు.

సీ ॥ జన్మమునను సౌరి చంద్రులుపాంత్యంబు నందుసర్వంసహానందనుండు । షష్ఠరాశి భృగుండు సంయుక్తులైనను కవిదశ భాగ్యయోగము గలుంగు । శశి కుటుంబమునఁబంచమమునఁగుజుఁడున్ననజ్ఞారిదశధనంబధికమబ్బు । చంద్ర చంద్రజ భూమిజన్ములు మకరంబునను గూడధనవాహనంబులలరు । షష్ఠరాశిని గాప్యుఁడష్టమమునందు । నమరపూజ్యుండు సౌరి భాగ్యముననమరి । చంద్రభూసుతు లేకాదశంబునందు । బరఁగ నుత్కృష్ట భాగ్యంబు పరిఢవిల్లు ॥ గీ ॥ బంధు గృహమున గురుచంద్ర భౌమసౌమ్యు । లుండి శని శుక్ర సంబంధమొదవకున్నఁ।వర్గ శ్రీహాళిమహాదశాంతర్దశలను । భాసురంబుగఁగల్గు సింహాసనంబు ॥ గీ ॥ తులఁప వృషసింహకన్యకా తౌళికార్ము । కఘుట నక్రములందునఁగ్రమముమీర । చంద్ర రవిబుధ భృగు గురు సౌరికుజులు । యుక్తులైనను బహుభాగ్యయుక్తుఁడగును ॥ గీ ॥ ఇందులోననొకఁడరిద్దఋూనంబైన । చంద్రకుజులులాభ సదనమునను । యుక్తులైనభాగ్య యుక్తుఁడై జాతకుఁ । డెపుడు వెలయుననుచు నెన్న వలయు ॥ గీ ॥ దశమభావస్థుఁడై నత్రిదశగురుండు ।యోగమీ.జాలఁషంత్య సంయుక్తుఁడైన । సౌరి యోగించు

గురుఁడు పంచమమునందు । నున్న బహుపుత్రికాలా
భ మొదవుఁదెలియ ॥ క ॥ సురగురునిదశనుచంద్రాం।
తరసమయమురాగనపుడు తన్మనుజునకున్ । బరికింపఁ
బూర్వ యోగం । బరుదారఁగ కొరఁతఁబరచునందు
గు తెలియన్ ॥ *

ఆశ్వాసాంతము.

క ॥ సురభూషణ రిపుభీషణ । శరశోషణచాపకలి
త శరధీషణ భా । సురకాండావరదుండా । శరఖం
డా పాలితాండ జయదోర్దండా ॥ స్రగ్ధర ॥ శ్రీ సం
భోగోత్థ భోగోచ్ఛ్రిత భుజగ తటిచ్ఛ్రి మహోతల్ప
రాజో । ల్లాసా నందాంకనందా లలిత వరమహోల్లా
మాహ్లాదగ్రహాలా । వాసా ధారాగ్ర ధారావ
హా సురుచిర శోభాతనుస్ఫూర్తి తేజో । దానాం భోజే
శ ధాత్రీతలఫల పెదమద్దాలికోదండరాయా ॥ *

ముక్తపదగ్రస్త మత్తేభము.

మనుజానందక ఖండకప్రహార సన్మానేశ మానే
శము । ఖ్యనితాంతానత తానతత్పరమహః కంజాత
కంజాతలో । చనశోభావహ భావహర్షకర లాస
ద్యాగ సద్యాగబం । ధనసంహారక హారకల్ప పెదమ
ద్దాలీశ గోపాలకా ॥ *

ద్వ ర్థిగీతి.

రామ ఘన రస రాశి పర్వత ధరాసు
సంఖ్యశాలివాహన రాజశకలసద్వ
తంస నుత వృషమాధవ ధవళపక్షు
గతి రచిత నుతిగోపాల వైకొనుకృతి ॥

శకాబ్దపక్షమందు.—

రామ - ౩. ఘనరసరాశి - ౪. పర్వత -
౭. ధరా - ౧. సుసంఖ్య - శాలివాహనరా
జశక - లసద్వతంసనుతవృష - మాధవ - ధ
వళపక్షుగతి - రచితనుతి - గోపాల - వైకొ
ను - కృతి.

గోపాలునిపక్షమందు.—

రామ - ఘనరసరాశి - పర్వతధరా - సు
సంఖ్యశాలివాహన - రాజశకలసద్వతంసను
తవృష - మాధవ - ధవళపక్షుగతిరచిత నుతి -
గోపాల - వైకొనుకృతి.

గద్య.

ఇది శ్రీమన్[illegible]గోపాల కృపాలబ్ధ సరస కవితా
సామ్రాజ్య ధురంధర ఘన యశో బంధుర
శ్రీమత్తిరుమలపురిహళ్ల సంపత్కుమార
రాఘవ దేశికానుగ్రహ పాత్ర
పరాశర గోత్ర పవిత్ర
వల్లూరి బాపిరాజామాత్య పుత్ర
భామాదేవీ కళత్ర
బుధ విధేయ
జగన్నాథనామధేయ ప్రణీతంబైన
భావసారసంగ్రహంబను
జ్యోతిష గ్రంథంబున
[illegible]నేకాశ్వాసము
సంపూర్ణము.